నినాదం
నిఖార్సైన జర్నలిజం
తెలంగాణ ప్రాంతీయం



-నా ధ్యాసంతా అభివృద్ధి పైనే
-పార్లమెంటు ఎన్నికల్లో వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం

# హత్యా రాజకీయాలకు ఎన్నడూ తావీయలేదు

**పెద్దపల్లి ప్రతినిధి మే08( నినాదం న్యూస్)** సుదీర్ఘ కాలంగా ప్రజాప్రతినిధిగా ఉన్న తాను ఎన్నడూ హత్యా రాజకీయాలకు తావీయలేదని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఈ మేరకు కమాన్ పూర్ మండలంలోని పిల్లిపల్లె లోని ఓ ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇనుగంటి రామారావు, పీట్ల గోపాల్ ,మల్క రామస్వామి, దేవీ లక్ష్మీ నరసయ్య తోపాటు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి మంత్రి శ్రీధర్ బాబు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు గారు మాట్లాడుతూ మంథని నియోజకర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. కొందరు వ్యక్తులు పనిగట్టుకొని విమర్శలకు దిగుతున్నారని వారిని పట్టించుకోవద్దన్నారు. తాను ఎప్పుడూ హత్య రాజకీయాలకు తావు ఇవ్వలేదన్నారు. నాది అభివృద్ధి మంత్రమని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనేకమాన్ పూర్ మండలంలో అభివృద్ధి పనులకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. కమాన్ పూర్ నుండి ఎఫ్సీఐ వరకు రహదారి నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. అలాగే కమాన్ పూర్ లో సెంట్రల్ లైటింగ్ పనులు చేయిస్తామన్నారు. రైతుల కొరకు మంగపేట దారి, మండల వాగు పైన బ్రిడ్జి నిర్మించ నున్నట్లు చెప్పారు. చౌటవాగు వద్ద గతంలో వేసిన నాసిరకం రోడ్డు పనులు పూర్తి చేసి మరో బ్రిడ్జి నిర్మిస్తామని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల తడిసిన ధాన్యం మద్దతు దరతో పూర్తి స్థాయిలో కొనుగోలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అందరం కలిసి అభివృద్ధికి మారుపేరుగా నిలుద్దామన్నారు. బీఆర్ఎస్ హయాంలో నాసిరకం పనులు జరిగాయని శ్రీధర్ బాబు విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణను రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



# మట్టిమాఫియా దందా

**పాలేరు మే 8(నినాదం న్యూస్):**
ఆ సంస్థ తలుచుకుంటే కొండలు గుట్టలు కరిగిపోతాయి. చెరువులు సైతం స్తంభాల లోతు మేర పాతాళ గంగను చూచిస్తాయి. ఎటువంటి అనుమతులు లేకుండా అభివృద్ధి పనులుకు అంటూమట్టిని తరలిస్తూ అక్రమార్జనకు పాల్పడుతూ.. మరోవైపు నేలకొండపల్లి ముదిగొండ కోదాడ లాంటి ప్రాంతాలకు ప్రతిరోజు లక్షలాది రూపాయల మేర ఎటువంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తూ లక్షల ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.- ముదిగొండ మండలం ముత్తారం సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం కిష్టాపురం నేలకొండపల్లి మండలంలోని కొండ్రేని గుట్ట మొదలు మండలంలోని చాలా చోట్ల ఎటువంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు జరిపి అక్రమంగా ధనార్జనకు పాల్పడ్డారనే ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి. ప్రధానంగా నెలకొండపల్లి

-మిగతా 2లో



-అక్రమ మట్టి తవ్వకాలలో.. వెలుగు చూస్తున్న సత్యా...దూరమైన.. లీలలు ఎన్నో ఎన్నెన్నో..?
-అనుమతులు ఉండవు..? కానీ మట్టి అమ్మబడుతుంది..?
-చివరకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు సైతం జోరుగా అమ్మకాలు...?
-రాష్ట్ర రెవెన్యూ మంత్రి ఇలా కాలో.. అక్రమాలను అడ్డుకునేది ఎవరు...? ప్రశ్నించే గొంతుకలకు... కాసుల కట్టలు ఏర..?
ముదిగొండలో చేతులు మారిన లక్షలాది రూపాయలు...?
నేతలకు అందుతున్న నెలనెలా మామూళ్ళు...?
పవర్ మేక్... "మేక్ఇన్" నేలకొండపల్లి వయా ముదిగొండ అనంతగిరి మండలాలలో దర్జాగా వ్యాపారం...?

## నల్లగొండలో భారీ మెజార్టీతో

# కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



**- ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**

**మునగాల,మే 8 (నినాదం న్యూస్):**
13 న సార్వత్రిక ఎన్నికలలో భాగంగా నల్గొండ లోకసభ అభ్యర్థి కుందూరు రాఘువీర్ రెడ్డి గెలుపు ఆకాంక్షిస్తూ.... మునగాల మండల పరిధిలోని ముకుందాపురం, బరాఖత్ గూడెంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే పద్మావతి సమక్షంలో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే పద్మావతి మాట్లాడుతూ....జరగబోయే లోక్ సభ సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోగల రెండు లోక్ సభ స్థానాల్లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని స్పష్టం చేశారు.స్వాతంత్రం వచ్చిన నాటి నుండి కూడా కుల,మతాలకు -మిగతా 2లో

# మట్టి మాఫియా దందా

**మొదటి పేజీ తరువాయి...**మండలంలోని కొండ్రేణి గుట్ట తో పాటు ఇతర ప్రాంతాలలో కూడా మట్టి తవ్వకాలు గాను శక్తివంతమైన పేలుళ్లు ఉపయోగించి ఎటువంటి అనుమతులు లేకుండా దర్జాగా తరలించి కోట్ల రూపాయలు గడించారనే ఆరోపణలు ఉన్నాయి.లిజిల్లా మైనింగ్ ఏడి గా పని చేసిన ఓ ఉన్నతాధికారి సాకారంతోపాటు అండదండలతో దర్జాగా కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని ప్రభుత్వ సొమ్మును లూటీ చేశారనే ఆరోపణలు పుష్కలంగా వినిపిస్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల ముందు అంటే దాదాపు 6 నెలల ముందు నుండి అక్రమంగా మట్టి రవాణా చేస్తూ అభివృద్ధి పనులకు అంటూ ఊదర కొడుతూమస్కా చీకటితో మొదలుతెల్లవారులు ప్రైవేటు వ్యక్తులకు సంస్థలకు మట్టిని ఎటువంటి ఆటంకం లేకుండా దర్జాగా తరలించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒక్కొక్క లారీకి 3000 నుండి 4000 వరకు ట్రాక్టర్కు 800 నుండి ?1000 వరకు రేటును నిర్ణయించి అడ్డగోలు వ్యాపారానికి తెర లేపినట్లు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. కాగా గతంలో పనిచేసిన జిల్లా మైనింగ్ ఏడి సాకారంతోపాటు జిల్లా కేంద్రంలో పనిచేసే ఉన్నతస్థాయి ఆర్ అండ్ బి ఈ. ఈ అండదండలు పుష్కలంగా ఉండడంతో దర్జాగా మట్టి అక్రమ రవాణా కొనసాగుతుందని పలువురు జిల్లా ప్రజలు ఆరోపిస్తున్నారు.

లిముదిగొండ మట్టి తోలకాలలో.. ప్రశ్నించిన గొంతుకలకు కాసుల కట్టలతో ఎర...?

కాగా నేలకొండపల్లి మండలం కాక సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం కిష్టాపురం లో కూడా పవర్ మే క్ సంస్థ అడ్డగోలుగా తవ్వకాలు జరుపుతూ మట్టిని తరలించారని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు. నేటికి కూడా చెరువు మట్టిని రైతులకు బదులు సదరు సంస్థ ప్రతినిధులు దర్జాగా తరలించుకుపోతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మట్టిని అక్రమంగా తరలించడంతో గ్రామాలలోని రోడ్లు దెబ్బతిని గుంటలమయంగా మారడంతో ఆయా గ్రామాల ప్రజలు నిత్యం నరక యాతన అనుభవిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. సంస్థ సేకరించే మట్టి తవ్వకాలలో ఎక్కడైనా అవరోధాలు ఏర్పడితే వీరికి సహకరించేందుకు ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన బడా చోటా నేతలు రంగ ప్రవేశం చేసి సర్దుబాటు చేస్తారని ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. గత ఎనిమిది నెలల క్రితం నేలకొండపల్లి ముదిగొండ అనంతగిరి మండలాలలో రోడ్లు ధ్వంసం అవుతున్నాయి. దూళితో ఇబ్బందులు పడుతున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు బహిరంగంగా నిరసన తెలిపిన సందర్భంలో ప్రజల నుండి వ్యతిరేకత రాకుండా ఉండేందుకు ఆయా గ్రామాలకు చెందిన నాయకులకు చోటామోటా నేతలకు ఐదు లక్షల నుండి 8 లక్షల వరకు కాసులను ఎరగా వేస్తూ ముందుకు సాగి అక్రమంగా కోట్లాది రూపాయల మట్టి తవ్వకాలను జరిపి దర్జాగా రవాణా చేసినట్లు ఆరోపణలు వినిపించాయి. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కూడా ప్రభుత్వ భూముల్లో ఆయా గ్రామాలలో ప్రజా అవసరాలకు ఉపయోగించే మట్టిని సైతం తరలిస్తుంటే అక్కడక్కడ జనం తిరుగుబాటు ఎగరేయటంతో కొంతకాలం నిశ్శబ్దంగా ఉన్న మట్టి మాఫియా సంస్థ నయానో భయానో అధికార అండదండలతో కాసులు నెరవేస్తూ యధావిధిగా మట్టి తోలకాలు జరిపి లక్షలాది రూపాయలు వెనకేసుకుంటూ అభివృద్ధి పనులు కంటూ కూడా అక్రమంగా రవాణా చేశారు. సంబంధిత రెవిన్యూ మైనింగ్ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం నెలనెలా మామూల్లులే నని పలువురు మండలాల ప్రజలు గుసగుసలాడుతున్నారు.రాష్ట్ర రెవెన్యూ మంత్రి ఇలా కాలో కావటంతో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గం లోని ముదిగొండ సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం లో అక్రమంగా మట్టి తవ్వకాలు జరగటం వ్యాపారం నిర్వహించడం వెనుక రాజకీయ అండదండలు కూడా పుష్కలంగా ఉన్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వం స్పందించి అక్రమంగా మట్టిని రవాణా చేస్తూ వ్యాపారం నిర్వహిస్తున్న వ్యక్తులపై సంస్థపైవిచారణ చేసి నిబంధనలకు విరుద్ధంగా పేలుళ్లకు పాల్పడుతూ పాతాళంలోతులో తవ్వకాలు జరుపుతున్న పవర్ మేక్ మట్టి ఆగడాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు వివిధ సామాజిక సేవ కార్యకర్తలు నాయకులు ముక్త కంఠంతో కోరుతున్నారు.

### నల్లగొండలో భారీ మెజార్టీతో

## కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

**మొదటి పేజీ తరువాయి...** అతీతంగా అనగారిన ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే... గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో, భారతదేశంలో ఒక అరాచక పాలన సాగినది తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం,నీళ్లు, నిధులు, నియామకాలు అనే సెంటిమెంట్ తో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ తన స్వార్థ రాజకీయాలకు తెలంగాణ ప్రాంతానికి చెందాల్సిన నీళ్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అప్పజెప్పి,రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ఒక కుటుంబానికి నిధులను సమకూర్చుకొని, ఒక్క కుటుంబం మాత్రం రాజకీయ ఉద్యోగులుగా మలుచుకోవడం జరిగినదని ఆరోపించారు.దేశంలో మతం పేరు చెప్పి అధికారం లోకి వొచ్చిన బిజెపి పార్టీ ఆర్థిక నేరగాళ్లకు అండగా ఉంటూ ఒకరిద్దరిని ప్రపంచ కుబేరులుగా చేసి దేశం లో వున్న యువతను, రైతులను, అణగారిన పేదలను గాలికి వొదిలేసి వివిధ రాష్ట్రాలలో ప్రజాస్వామ్యం గా ఏర్పడిన ప్రభుత్వలను ఆర్థిక నేరగాళ్ల సహాయం తో లేదా కొన్ని స్వాతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థ ల సహాయం తో అప్రజాస్వామ్యం గా ప్రభుత్వా లను కూల్చి బిజెపి పార్టీ సొమ్ము చేసుకుంటున్నది. ఈ నిరంకుశ పాలనకు అనుగుణంగా 2023 శాసనసభ సర్వత్రిక ఎన్నికలలో బి.ఆర్.ఎస్ పార్టీ కి బుద్ధి చెప్పినట్టుగా దేశం లో బిజెపి పార్టీ కి బుద్ధి చెప్పవలసిన సమయం ఆసన్న మైందన్నారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం లో బి.ఆర్.ఎస్ పార్టీ కి ఒక్కలోక్ సభ స్థానం కూడా గెలిచే పరిస్థితి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, ఎంపీపీ ఎలక బిందు, వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య, సిపిఎం నాయకులు బుర్రి శ్రీరాములు, కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి, ఎలకా శ్రీలత రెడ్డి, విజయమ్మ, బోళ్ల వెంకటరెడ్డి, ముష్కుల సైదిరెడ్డి, కాలే సామేలు, అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి,పాష కాంగ్రెస్ పార్టీ సిపిఎం పార్టీకి చెందిన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధ్రువీకరణ పత్రాల జారీలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది జాప్యం

**మంచిర్యాల టౌన్ మే 08 (నినాదం న్యూస్ ):** మంచిర్యాల పట్టణంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పార్లమెంట్ ఎలక్షన్ సంబంధించిన విధులు నిర్వహిస్తున్నామని, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, నివాసధృవీకరణ పత్రం, కుటుంబ సభ్యులు ధ్రువీకరణ పత్రం, జారీ చేయవలసిన బాధ్యత తహసిల్దార్ సిబ్బందిపై ఉంటుంది. తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పార్లమెంట్ ఎలక్షన్ విధుల్లో పై అధికారుల ఆదేశాల ప్రకారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అలాగే బెల్లంపల్లి చౌరస్తా సమీపంలో గల బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తహసిల్దార్ కార్యాలయం సిబ్బందికి ఉన్నతాధికారులు సూచనలు సలహాలతో పాటు ట్రైనింగ్ నిర్వహించి పార్లమెంట్ ఎలక్షన్లలో ఎలాంటి అవంతరాలకు తావు లేకుండా విధులు నిర్వహిస్తున్నారని సమాచారం, పార్లమెంట్ ఎలక్షన్ లో విధులు నిర్వహించడం వారి వీధి అయినా ప్రజల యొక్క సమస్యలను పట్టించుకోకపోవడం ప్రజలకు మనోవేదన కలిగిస్తుంది. ప్రస్తుత సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లా సెట్, నీట్ పరీక్ష, ఇతరత్రా



పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధమవుతుంటారు, విద్యార్థులు వివిధ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవాలంటే వారికి కుల ధ్రువీకరణ పత్రము, ఆదాయ ధ్రువీకరణ పత్రం, నివాస దృవీకరణ పత్రము, అవసరం అవుతుంది. ఎలక్షన్ విధులు అనే సాకుతో విద్యార్థులకు తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఇబ్బంది పెడుతున్నట్టు సమాచారం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారి తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# పంట నష్టపోయిన రైతును ఆదుకుంటాం

**పెద్దపల్లి ప్రతినిధి, మే 08( నినాదం న్యూస్):** ఈదురు గాలులు, అకాల వర్షానికి పంటలు దెబ్బ తిని నష్టపోయిన రైతులను ఆదుకుంటామని పెద్దపల్లి ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఐకేపీ, పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాలను, మామిడి తోటలను బుధవారం విజయరమణ రావు సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే తో తమ గోడు వెళ్ళబోసుకున్నారు. ఈదురు గాలులకు నష్టపోయిన మామిడి



తోటలు దెబ్బతిన్న , ధాన్యం తడిసిపోయిన రైతులను ఆదుకునే విషయంలో ఎమ్మెల్యే విజ య రమణారావు అధికారులతో మాట్లాడా రు. అనంతరం విజయరమణరావు మాట్లాడు తూ గత ప్రభుత్వ హయాంలో నాయకులు, అధికా రులు నామమాత్రంగా వచ్చి పంట నష్టాన్ని చూసి పోయారని ఇప్పుడలా కాకుండా అధికా రులు క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలిస్తార న్నారు. రైతులకు పంట నష్టపోయిన వారికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

# ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు



**భీమదేవరపల్లి మే 8 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం కొత్తకొండ, ముల్కనూర్ గ్రామాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ 57వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జన్మదినాన్ని పురస్కరించుకుని కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ముల్కనూరులోని అమరవీల స్థూపం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నున్నావత్ భాస్కర్ నాయక్, కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, ఊస కోయిల ప్రకాష్, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్ ఎదులాపురం తిరుపతి మీసం మహేష్, మాడుగుల ఏబ్రా, జయంత్, గజ్జల సురేష్,పొన్నాల మురళి, బొల్లంపల్లి షద్రక్,తకిల్, అమర్, మణిదీప్ రాజకుమార్ ,అనిల్ సుమన్ .రాజయ్య.ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ పార్టీ నుండి, కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**ధర్మారం మే 8 (నినాదం న్యూస్):** పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మండలంలోని గ్రామ గ్రామాల నుండి బి ఆర్ ఎస్ పార్టీ కి చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగిరెడ్డి ఆధ్వర్యంలో వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో రామయ్య పల్లె కు చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మాజీ వార్డు సభ్యులు గుండేటి రాజయ్య బూతగడ్డ కుమార్ రేగుల అశోక్ కోట తిరుపతి ముదిరాజ్ మొదలగు వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే కొత్తూరు గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు స్థానిక ఎంపిటిసి తాళ్ల పెల్లి భద్రమ్మ లింగయ్య గౌడ్ గాగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ మద్దుల నర్సయ్య మాజీ వార్డు సభ్యులు నేరుమట్ల కిరణ్ దుర్గయ్య రవి రాజయ్య ఉదయ భూఖ్య రాజేశం శివకుమార్ తదితరులు లకు ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి వారిని ఆహ్వానించారు. వారు సందర్భంగా మాట్లాడుతూ పార్టీ ప్రతిష్టకు మా వంతు కృషి చేస్తామని అన్నారు. అలాగే ఈ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నట్టు కిలవనపర్తి మాజీ సర్పంచ్ చాగంటి తార కొండయ్య ఆధ్వర్యంలో, 20 మంది గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రకటించారు.

# బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ గెలుపు ఖాయం



**భీమదేవరపల్లి మే 8 (నినాదం న్యూస్):** ఈనెల 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ టిఆర్ఎస్ అభ్యర్థి బోయిన్పల్లి వినోద్ కుమార్ భారీ మెజార్టీతో గెలవబోతున్నాడని మంగళపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కనకం నరేష్ అన్నారు. ఈ సందర్భంగా కనకం నరేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీ ల పేరుతో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. ఉచిత బస్సు మినహా ఏ ఒక్క గ్యారంటీని పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని అన్నారు. బిజెపి ప్రభుత్వం 10 ఏళ్లు అధికారంలో ఉండి చేసిన అభివృద్ధి చెప్పకుండా దేవుళ్ళ పేరుతో ఓటు అడగడం సిగ్గుచేటు అన్నారు. హిందూ ముస్లింల మధ్య మత ఘర్షణలు రేపుతున్నారని అన్నారు.తెలంగాణలో బిఆర్ఎస్ తోనే మళ్ళీ అభివృద్ధి సాధ్యమవుతుందని పార్లమెంట్లో బిఆర్ఎస్ ఎంపీలు ఉంటేనే తెలంగాణ అభివృద్ధిపై మాట్లాడతారని అన్నారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు.

# తండ్రి కోసం తనయ ప్రచారం



**ధర్మారం మే 8 (నినాదం న్యూస్):** బుధవారం రోజు పెద్దపెల్లి ఎంపీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు కొరకు కొత్తూరు గ్రామాం లో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కొప్పుల ఈశ్వర్ కూతురు నందిని పాల్గొని గతంలో కొప్పుల ఈశ్వర్ చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు మరియు సేవా కార్యక్రమాల గురించి వివరించి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కో రారు. అలాగే కమ్మరి కాన్ పేట లో కూడా ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ముల్కనూరులో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

**భీమదేవరపల్లిమే 08(నినాదం న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ బి ఆర్ ఎస్ అభ్యర్థి బోయిన్ పల్లి వినోద్ కుమార్ గెలుపే లక్ష్యంగా బి.ఆర్.ఎస్ నాయకు లు ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. బుధవారం మండలం



లోని ముల్కనూరులో బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రైతుబంధు బకాయిలు, కరెంటు కోతలు వంటి అంశాలు ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హాయంలో ప్రజలకు అందించిన పథకాలను ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బోయిన్ పల్లి వినోద్ కుమార్ ను బలపరుస్తూ, ఈ నెల13 న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మాడుగుల అశోక్, ఎల్తూరి ప్రేమ్ రాజ్, మాడుగుల తిరుపతి, గుడికందుల రాజు, గుడికందుల పూర్ణచందర్, మాడుగుల నరేందర్, గొర్రె సదానందం, కండె చిరంజీవి, గొర్రె నాగరాజు, పచ్చునూరి సదానందం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నేపథ్యంలో పోలీస్ కవాతు



**మునగాల,మే 8 (నినాదం న్యూస్):** రానున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు అభద్రతకు గురి కాకుండా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవడానికి వారిలో భరోసా కల్పించడానికి, ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరించే వారికి తగిన చర్యలు తప్పవని సందేశం ఇచ్చేందుకు కవాతు నిర్వహిస్తున్నట్లు.... మండల పరిధిలోని కొక్కిరేణి, తిమ్మారెడ్డి గూడెం, గణపవరం గ్రామాలలో కేంద్ర అర్మడ్ బలగాలతో కవాతు నిర్వహించినట్లు మునగాల సిఐ డి.రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.20 మంది కేంద్ర అర్మడ్ సిబ్బందితో కలిసి స్థానిక పోలీసులు బుధవారం సాయంత్రం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.... ఎక్కడైనా సమస్యాత్మక సంఘటనలు చోటు చూసుకుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.ఎవరైనా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలానే ఎన్నికల సమయంలో ఎటువంటి కేసులు నమోదైనా ఆ కేసులు జీవితాంతం వెంటాడుతూనే ఉంటాయని సీఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ వెంకన్న, మునగాల పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



**భీమదేవరపల్లి మే 8 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామంలో కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామశాఖ అధ్యక్షుడు ఊరడి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, సీనియర్ నాయకుడు చంద్రశేఖర్ గుప్తా పాల్గొన్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని పెద్దసంఖ్యలో మహిళలు ప్రచారంలో హోరెత్తించారు. ఈ సందర్భంగా ప్రకాశ్ మాట్లాడుతూ గడిచిన పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్, కేంద్రంలో బిజెపి సామాన్య ప్రజలకు ఒరుగిందేమి లేదన్నారు. కాంగ్రెస్ ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి గెలిపించాలన్నారు. కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు చేతి గుర్తుపై ఓటు వేయాలని నమూనా ఈవీఎం చూపుతూ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు దేవరాజు శంకర్, నాయకులు స్వామి, మ్యాక రాజు, యాకుబ్, పెద్ద సంఖ్యలో మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ఎద్దులు

## -సుమారు లక్ష రూపాయలు నష్టపోయిన రైతు



**కేసముద్రం, మే 08 (నినాదం న్యూస్)** (కేసముద్రం మండలం మర్రి తండా జీపీకీ చెందిన వంకుడోత్ శ్రీను, సతీష్ చెందిన రెండు కడేడ్లు బుదవారం మేతకు వెళ్ళగా విద్యుత్ షాక్ గురై మృతి చెందాయి. మంగళవారం రాత్రి కురిసిన గాలివానకు కరెంటు పోల్లు పడిపోగా , వాటి వైర్లు పొలంలో పడిపోయాయి . ఈనేపధ్యంలో మేతకు వెల్లిన ఎడ్లు విద్యుత్ షాక్ గురై మృతి చెందయని బాధితులు తెలిపారు. వాటి విలువ రూ. 1లక్ష వరకూ ఉంటుందనీ బాధితులు వంకుడోత్ శ్రీను, సతీష్ లు తెలిపారు.

# భువనగిరి ఎంపీగా క్యామ మల్లేష్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

### - మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్



**చౌటుప్పల్ మే 8( నినాదం న్యూస్ ) :** చౌటుప్పల్ మండల భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని చౌటుప్పల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు . ఈ సమావేశానికి మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ హాజరై మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు క్షేత్రస్థాయిలో గ్రామాలలో పర్యటించి గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చేసినటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలని ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి ఒక్క ఓటరుని చైతన్యపరిచి బిఆర్ఎస్ పార్టీకి అత్యధికంగా ఓట్లు వేయించి భువనగిరి ఎంపీ సీటు గెలిపించుకొని కెసిఆర్ కి కానుక ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త అంకిత బావంతో పనిచేయాలన్నారు. కొంతమంది నాయకులు స్వార్థంతో స్వప్రయోజనాల కోసం పార్టీ మారిన కార్యకర్తలు అధైర్య పడొద్దు అన్నారు. నేటి కార్యకర్తలు భవిష్యత్తులో నాయకులు అవుతారని, ప్రజా ప్రతినిధులు అవుతారని అందరికీపార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఢిల్లీ మాధవరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల సింహాద్రి, అంకిరెడ్డిగూడెం మాజీ సర్పంచ్ మల్లేష్ గౌడ్, తాజా మాజీ వార్డు మెంబర్ జంగం నవీన్, యూత్ అధ్యక్షులు యముడాల సాయి, చెన్నోజు రాఘవేంద్ర చారి, ఎంగలి రవీందర్ రెడ్డి, పిసాటి భూపాల్ రెడ్డి, గునుగంటి శంకర్, సామిడి బాల్ రెడ్డి, బోనకుర్తి శ్రీనివాస్, ఎంగలి నర్సిరెడ్డి, చెరుకు శ్రీశైలం, యముడాల మల్లేష్, గుర్రం నరసింహ,ఆనందాసు రమేష్, ముప్పిడి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ ఎంపీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి




**కోదాడ,మే 8(నినాదం న్యూస్) :** ఆర్ ఎంపీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని. ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాయలంలో ఆర్ఎంపీల సంఘం మండల అధ్యక్షులు భూతం శ్రీనివాస్ తో పాటు పలువురిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. ఆర్ఎంపీ, పీఎంపీ లకు అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తు మధ్యలో నిలిచిపోయిన ట్రైనింగ్లను తిరిగి ఏర్పాటు చేయించాలని, ఆర్ఎంపీలపై జరగుతున్న దాడులపట్ల ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునేలా చూడాలని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆమె సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీల క్రమశిక్షణ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్సీ.. వెంకటప్పయ్య, ఆర్గనైజర్ సెక్రటరీ రవిబాబు, ఆయా మండలాల అధ్యక్షులు ఉపేందర్, కాంతారావు, శ్రీశైలం, నవీన్. భాస్కర్ తదితరులు ఉన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరికలు..



**కోదాడ,మే 8(నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుండి పలువురు నాయకులు ,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు .అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి 20 కుటుంబాలు ఆ పార్టీ మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు సాదినేని కోటేశ్వరరావు, గ్రామ తాజా మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి సమస్త స్థానం పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం ఉంటుందని పార్లమెంట్ ఎన్నికలలో పార్టీకి భారీ మెజార్టీ వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కాంగ్రెస్‌లో చేరిక



**కోదాడ,మే 8(నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ కి షాక్ తగిలింది. పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావు ఆ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే పద్మావతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే 28వ వార్డు కౌన్సిలర్ వంటిపులి రమా శ్రీనివాస్ సైతం పార్టీలో చేరారు. చందు నాగేశ్వరావు గత ఐదేళ్లుగా టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులుగా పనిచేస్తూ ఆ పార్టీ అభివృద్ధికి బలపేతానికి విశేషంగా కృషి చేశారు. పార్టీ ఇచ్చిన పిలుపుల మేరకు అన్ని కార్యక్రమాలు తన నాయకత్వంలో విజయవంతం చేశారు గత అసెంబ్లీ ఎన్నికల ముందు నుండే ఆ పార్టీ పెద్ద కు చందు నాగేశ్వరరావు మధ్య విభేదాలు కొనసాగాయి దీంతో చందు నాగేశ్వరరావు ఆ పార్టీ పెద్ద తో ఇమడలేక ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కోదాడ పట్టణంలో పేరున ద్వితీయ శ్రేణి నాయకుల్లో చందు నాగేశ్వరావు ఒకరు కావడంతో బీఆర్ ఎస్ పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందనడంలో సందేహం లేదు. స్థానిక విభేదాలపై అధిష్టానానికి తెలియజేసిన ఫలితం లేకపోవడంతో ప్రధాన న్యాయం కోసం ఇంకా చాలామంది నాయకులు కార్యకర్తలు పార్టీలు మారడానికి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**భీమదేవరపల్లి మే 08(నినాదం న్యూస్):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ క్రాస్ రోడ్ సమీపం లో లారీ ఢీకొని స్కూటీ పై వెళ్తున్న మోరె బుచ్చయ్య (55) అనే వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన మోరె బుచ్చయ్య బుధవారం సాయంత్రం తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లి గ్రామానికి తిరిగి వస్తున్నాడు. క్రాస్ రోడ్ వద్దకు రాగానే ఎదురుగా హుస్నాబాద్ వైపు వెళ్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలు కాగా సమాచారం అందుకున్న 108 అత్యవసర వైద్య సిబ్బంది అక్కడకు చేరుకుని మృతిచెంది నట్లు నిర్ధారించారు. కాగా ఘటన స్థలానికి చేరుకున్న ములుకనూరు, వంగర ఎస్సైలు సాయిబాబు, వెంకటేశ్వర్లు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నట్లు తెలిపారు.

## బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం



**చౌటుప్పల్ మే 8(నినాదం న్యూస్ )**భారత రాష్ట్ర సమితి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపును ఆకాంశిస్తూ చౌటుప్పల్ పట్టణం లో గల 16,20 వ వార్డు లో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఎండీ.అతహర్ పాషా, ఇబ్రహీం,జమీర్, ఫర్హాన్,ముషీర్, సునీల్, షఫీ, ఇస్మాయిల్, తదితరులు

## చౌటుప్పల్ బార్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం

**చౌటుప్పల్ మే 8( నినాదం న్యూస్)**చౌటుప్పల్ బార్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో న్యాయవాదుల సమస్యలపై పలు తీర్మానాలను చేయడం జరిగింది. అదేవిధంగా కక్షిదారులకు ఇబ్బందులు కలగకుండా చౌటుప్పల్ లో అదనపు కోర్టును ఏర్పాటు చేయాలని ఈ సమావేశంలో తీర్మానించడం అయినది. ఈ సమావేశంలో బారసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాపోలు వేణు, ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీ మక్తల్ నరసింహ, ట్రెజరర్ పడమటి మహిపాల్ రెడ్డి, లేడీ రిప్రజెంటేటివ్ స్వాతి ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు జక్కర్తి శేఖర్ శ్రీశైలం న్యాయవాదులు ఎలమోని శ్రీనివాస్,బాల్యం వెంకట చలపతి, రాధాకృష్ణ, రవీందర్, ఎండి ఖయ్యుం పాషా, పరమేష్ జంగయ్య శ్రీశైలం శ్రీకాంత్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్‌లు ఏర్పాటు చేయాలి

**రామగిరి మే 08 నినాదం న్యూస్:**
లోక్ సభ ఎన్నికల పోలింగ్ నమోదైన ఈవిఎం యంత్రాల తరలింపుకు స్ట్రాంగ్ రూమ్ లను సిద్ధం చేయాలని, అలాగే కౌంటింగ్ కోసం ఏర్పాట్లు చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులకు తెలిపారు. బుధవారం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీ లో ఉన్న జేఎన్టీయూ మంథని కళాశాలను అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్, జగిత్యాల అదనపు కలెక్టర్ దివాకర లతో కలిసి పరిశీలించి స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ధర్మపురి, పెద్దపల్లి, రామగుండం, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ ప్రక్రియ జేఎన్టీయూ రామగిరి కళాశాలలో జరుగుతుందని అన్నారు. ఈ నెల 13న పోలింగ్ ముగిసిన తర్వాత పోలైన ఈవీఎం యంత్రాలు రిసెప్షన్ కేంద్రాల నుంచి నేరుగా జేఎన్టీయూ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్ లకు చేరుకుంటాయని అన్నారు.

# కుందూరు రఘువీర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించండి

**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు.**



మిర్యాలగూడ.మే 8(నినాదం న్యూస్) : నల్గొండ పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో ఉన్న కుందురు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు కోరారు. ఎంపీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని కాల్వపల్లి, కాల్వపల్లి తండా గ్రామాలలో నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మరియు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు తో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడం జరిగిందాని,సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే బడుగు బలహీన వర్గాలకు పేదలకు సరైన న్యాయం జరుగుతుందని ,గతంలో గ్రామాల్లో నిర్మించిన ఇండ్లన్నీ కూడా ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం లోనే నిర్మించారని ,ఈ మోడీ ,కేడి ప్రభుత్వంలో 10 సంవత్సరాల కాలంలో ఏ గ్రామంలో కూడా ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తారని ,బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని, భారత దేశవ్యాప్తంగా ఐదు న్యాయ గ్యారంటీలో అమలవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాల్వపల్లి మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్య యాదవ్, కల్వపల్లి తండా గ్రామ శాఖ అధ్యక్షులు బాధావత్ ప్రతాప్ సింగ్, శిరీషాల సాలయ్య ,జంగిలి లింగయ్య యాదవ్ ఉగిడి అంజయ్య యాదవ్ దామ సైదులు యాదవ్ వీరేపల్లి రామకృష్ణారావు వీరపల్లి చిన్న వెంకటేశ్వర్లు జెట్టి వెంకటేశ్వర్లు, నాగరాజు ,దారాచింటూ ,డాక్టర్ దస్తగిరి శవభిక్షం ,వీరేపల్లి సైదయ్య జెట్టి గోపాలు , నేరెళ్ల సంజయ్ కుమార్ , యూత్ కాంగ్రెస్ నాయక లిలు , యూత్ కాంగ్రెస్ నాయకులు పదరే వినోద్ కుమార్ ,తలకొప్పుల ప్రశాంత్, రాంబాబు మూతి అశోక్ సిరిసిల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలలో టిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించండి



మిర్యాలగూడ మే 8 (నినాదం న్యూస్): నల్గొండ పార్లమెంటు టిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణ రెడ్డి గెలుపు కోరుతూ నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సతీమణి కంచర్ల రమాదేవి కోరారు. బుధవారం దామరచర్ల మండలంలోని కొండపోలు బొత్తలపాలెం దామరచర్లలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఎన్ బి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నలమోతు సిద్దార్థ , మాజీ మార్కెట్ చైర్మన్ బైరం సంపత్, సీనియర్ పార్టీ నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి నాతో కలిసి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నల్గొండ పార్లమెంట్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన మోసాలను గమనించి ఎన్నికలలో ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ప్రచార కార్యక్రమంలో వారి వెంట టిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి షోయబ్, కొండ్రపోల్ గ్రామ మాజీ సర్పంచ్ కొర్ర పిడత సైదులు,పి ఏ సి ఎస్ డైరెక్టర్ సాయన్న గౌడ్,సుబ్బారావు, ఎంపీటీసీ వీర నాయక్, మల్లారెడ్డి,వెంకన్న గంగరాజు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికల విధులలో పాల్గొననున్న

# పిఓలు, ఏపిఓ లకు మూడో విడత శిక్షణ




మిర్యాలగూడ, మే 8(నినాదం న్యూస్) : పార్లమెంటు ఎన్నికల విధులలో పాల్గొననున్న మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం పరిధిలోని పిఓలు, ఏపిఓ లకు కెవిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం మూడో విడత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, రాజస్వ మండలాధికారి జి.శ్రీనివాస్ రావు శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధులలో పాల్గొననున్న సిబ్బంది తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి, ఇతర సూచనలు గురించి తెలియజేశారు. విధులను జాగ్రత్తగా నిర్వహించాలని కోరారు.కార్యక్రమంలో మిర్యాలగూడ, వేములపల్లి, దామరచర్ల, ఆదవిదేవులపల్లి తహసీల్దార్లు ఎన్.హరిబాబు, శ్రీనివాస్ శర్మ, జవహర్ లాల్, సురేష్, ఎంఈఓ ఎం.బాలాజీనాయక్, మాస్టర్ ట్రైనర్ బాలు, జి.కోటయ్య ఇతర ట్రైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్



**మిర్యాలగూడ, మే 8:-(నినాదం న్యూస్):** మిర్యాలగూడ మండలంలోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ ఎన్.హరిబాబు బుధవారం పరిశీలించారు. మండలంలోని చింతపల్లి పోలింగ్ బూత్ 158, 159, కేశ్యతండలోని పోలింగ్ బూత్ 160, హట్య తండా లోని199, కొత్తగూడెంలోని 197,198, లక్ష్మీ పురం లోని 196, కిష్టపురంలోని 193, రుద్రారంలోని 194, కొత్తపేటలోని 195 పోలింగ్ బూత్ లను పరిశీలించారు. ఆయా బూత్ లలో కనీస మౌలిక వసతుల కల్పనపై ఆరా తీసి వసతులు కల్పించాలని కోరారు.

## బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కాంగ్రెస్‌లో చేరిక

**కోదాడ,మే 8(నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ కి షాక్ తగిలింది. పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావు ఆ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే పద్మావతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే 28వ వార్డు కౌన్సిలర్ వంటిపులి రమా శ్రీనివాస్ సైతం పార్టీలో చేరారు. చందు నాగేశ్వరరావు గత ఐదేళ్లుగా టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులుగా పనిచేస్తూ ఆ పార్టీ అభివృద్ధికి బలపేతానికి విశేషంగా కృషి చేశారు. పార్టీ ఇచ్చిన పిలుపుల మేరకు అన్ని కార్యక్రమాలు తన నాయకత్వంలో విజయవంతం చేశారు గత అసెంబ్లీ ఎన్నికల ముందు నుండే ఆ పార్టీ పెద్ద కు చందు నాగేశ్వరరావు మధ్య విభేదాలు కొనసాగాయి దీంతో చందు నాగేశ్వరరావు ఆ పార్టీ పెద్ద తో ఇమడలేక ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కోదాడ పట్టణంలో పేరున ద్వితీయ శ్రేణి నాయకుల్లో చందు నాగేశ్వరరావు ఒకరు కావడంతో బీఆర్ ఎస్ పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందనడంలో సందేహం లేదు. స్థానిక విభేదాలపై అధిష్టానానికి తెలియజేసిన ఫలితం లేకపోవడంతో ప్రధాన న్యాయం కోసం ఇంకా చాలామంది నాయకులు కార్యకర్తలు పార్టీలు మారడానికి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం

## వజ్రయుధమైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**చౌటుప్పల్ మే 8(నినాదం న్యూస్ )**రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకొని ఎన్నికల ప్రక్రియలో పాల్గొని ప్రజాస్వామ్యాన్ని కాపాడలన్నారు. బలమైన విలువైన ఆయుధమైన ఓటును ప్రలోభాలకు లొంగకుండా అవినీతిరహిత సమర్థ వంతమైన నాయకత్వం దిశగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని ప్రజలను కోరారు. ప్రస్తుత రాజకీయాలు అభివృద్ధి పైన జరగాల్సిన చర్చను దృష్టి మరల్చి భావోద్వేగ రాజకీయాల వైపు ప్రజల దృష్టిని మార్చడం బాధాకరం. దీని ద్వారా ప్రజల భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉంది కాబట్టి, ప్రజలంతా ఆలోచించి మంచి నిర్ణయానికి తీసుకొని, సమర్థవంతమైన నాయకున్ని ఎన్నుకోవాలని పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## అనంతగిరి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాంగ్రెస్లో చేరిక..?

**కోదాడ,మే 8(నినాదం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షుడు గింజుపల్లి రమేష్ నేడు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమక్షంలో పార్టీలో చేరనున్నట్లు సమాచారం. తన అనుచర వర్గంతో పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. గత కొంతకాలంగా ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు రమేష్ దూరంగా ఉంటూ వస్తున్నాడు. ఒకానొక దశలో బిజెపిలో చేరుతారని ప్రచారం జరిగినప్పటికీ చివరికి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధమయ్యారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**కోదాడ,మే 8(నినాదం న్యూస్)** అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను కొత్తగూడెం గ్రామ శివారులో బుధవారం పోలీసుల పట్టుకున్నారు. స్థానిక ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... అనంతగిరి మండలం, కొత్తగూడెం గ్రామ శివారులో గల పాలేరు వాగు నుండి ఎటువంటి అనుమతులు లేకుండా దొంగతనంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుబడి చేసి, యజమాని నవీన్ పై కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు.

## పార్టీలకతీతంగా.. రాఘవేంద్రకు పట్టభద్రుల మద్దతు

**చౌటుప్పల్ మే 8( నినాదం న్యూస్ )**నల్లగొండ - ఖమ్మం - వరంగల్ పట్టభద్రుల ఎన్నికల్లో పార్టీలకతీతంగా.. పట్టభద్రులు ఆర్టీవి మీడియా అధినేత, ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవేంద్ర ఐతగోనికి మద్దతు తెలుపుతున్నారు. బుధవారం బెల్లి యాదయ్యను కలిశారు. ఆత్మీయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. పట్టభద్రులను కలిసి ఓటు వేయాలని కోరుతున్నారు. గత రెండేళ్ళుగా ప్రజా సేవే పరమావధిగా సాగుతున్న తనకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని పట్టభద్రులు తెలిపారు. నిరుద్యోగులు, ఉద్యోగులమంతా తన వెంటే ఉంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ నిరుద్యోగులు, ఉద్యోగులను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. గత 16ఏళ్లుగా అనేక సమస్యలపై పోరాడానని గుర్తు చేశారు. ఆర్టీవి మీడియా ద్వారా వేలాది మంది నిరుద్యోగులకు చేయూతనందించడంతో పాటు వారి ఉద్యోగాల కల్పనకు విశేష కృషి చేశానన్నారు. మీ అమూల్యమైన ఒకే ఒక్క ఓటు తనకు వేసి గెలిపిస్తే.. మీ గొంతుకగా మారి సమస్యలపై సమరశీల పోరాటం చేస్తానన్నారు.

# ప్రజల సమస్య తన సమస్యగా భావించే మహా నాయకుడు రాజ్ ఠాగూర్



**గోదావరిఖని టౌన్ 08 ( న్యూస్)** రామగుండం కార్పోరేషన్ అడ్డగుంటపల్లిలోని అబ్దుల్ కలాం స్టాచ్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగ్లో రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్సిల్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ కార్నర్ మీటింగ్లో రామగుండం లో జరగబోయే అభివృద్ధి గురించి ప్రజలకు వివరించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీల అమలు పూర్తిస్థాయిలో జరిగి ప్రజలకు మంచి పాలన అందించడమే కాంగ్రెస్ పాలన అని మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ అన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తమ సమస్యలుగా భావించి పరిష్కరిస్తున్న మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ నాయకత్వంలో రాబోయే పార్లమెంటు ఎలక్షన్స్ లో గడ్డం వివేక్ కుమారుడు గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది. 47 వ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, బుడగ జంగాల సంఘం నాయకులు భారీ ఎత్తున మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ సమక్షంలో కార్పొరేటర్ సదానందం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. హస్తం మన నేస్తం అదే మన సిద్ధాంతం నమ్ముకున్న పార్టీ కోసం నాయకులు దేనికైనా సిద్ధం అని అడ్డగుంట ప్రజలు నిరూపించాలని కోరడం జరిగింది. రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు కార్పొరేటర్ బొంతల రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లన్న, కార్పొరేటర్లు ముస్తఫా, బాల రాజ్ కుమార్, కొమ్ము వేణు, 47వ డివిజన్ కార్పొరేటర్ మేకల సదానందం యాదవ్ కార్పొరేషన్ మైనార్టీ నాయకులు నజీముద్దీన్, డివిజన్ అధ్యక్షులు మేకల హరికృష్ణ మహిళా అధ్యక్షురాలు సరోజన, కార్పొరేషన్ బీసీ సెల్ అధ్యక్షులు గట్ల రమేష్, గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు తిప్పారావు శ్రీనివాస్, మరియు డివిజన్ మైనార్టీ అధ్యక్షులు మోహిత్ గారు జియా గారు లారీ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డిగారు మరియు డివిజన్ సీనియర్ సిటిజన్స్ విభాగం యూత్ విభాగం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది,

# కేసిఆర్ పథకాలనే కాంగ్రెస్ అమలు చేస్తోంది

## రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని మే 08 (నినాదం న్యూస్):** కోట్ల ఆస్తుల్లో పుట్టి.. కార్పొరేట్ సంస్థలు నడిపే యజమానులకు కార్మిక సమస్యలు పట్టవని.. కార్మికునిగా పనిచేసి కార్మికులతో మమేకమైన వ్యక్తికే కార్మిక సమస్యలు తెలుస్తాయని పెద్దపల్లి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. బుధవారం బసంత్ నగర్ కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులతో పెద్దపల్లి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ తో కలిసి ఆయన కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడక ముందు కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు తెలంగాణకు ఏమి ఒరగపెట్టలేదని అన్నారు. తెలంగాణలో జరుగుతున్న అరాచకాలను దృష్టిలో పెట్టుకొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 14 ఏళ్లు కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. సాధించుకున్న తెలంగాణలో రైతులకు రైతుబంధు పేరిట రూ.10వేలు, వికలాంగులకు రూ.4వేలు, వృద్ధులకు రూ.2వేలు, వితంతువులకు రూ.2వేలు పెన్షన్లు, ఆడపడుచుల వివాహానికి కళ్యాణ లక్ష్మి పేరిట రూ.1,00,116లు అన్ని వర్గాల అభివృద్ధికి సంక్షేమ పథకాలను కేసిఆర్ అమలు చేశారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి, సంక్షేమం తెలంగాణ రాష్ట్రంలో జరిగిందనడంలో అతిశయోక్తి లేదన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన కేసీఆర్ పై కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిని అంటగట్టి.. అబద్దాలతో ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిందని ఆరోపించారు. రూ.4వేల పెన్షన్, రూ.500లకే గ్యాస్ కనెక్షన్, రైతుబంధు రూ.15000, ప్రతి ఆడపడుచుకు రూ.2500లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందన్నారు. కానీ ఆలస్యంగానైనా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ మోసాన్ని గ్రహించారని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు అండగా నిలుస్తారని వారన్నారు. వాతావరణ ప్రతికూల పరిస్థితుల్లో రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల పంట పాడైపోగా.. రైతులకు ఎకరాకు రూ.25వేలు నష్టపరిహారం చెల్లించాలని 36 గంటల పాటు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిరసన దీక్ష చేపట్టినట్టు వారు తెలిపారు. కాగా.. రైతులకు జరిగిన నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని కేసిఆర్ చేపట్టిన బస్సు యాత్రకు ప్రజలు భారీగా తరలి రావడంతో.. కాంగ్రెస్ ప్రభుత్వం భయపడి కేవలం 15వేల ఎకరాలకు రూ.10వేల నష్టపరిహారం ఇచ్చిందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న బలంను దృష్టిలో పెట్టుకొని మళ్ళీ ప్రజలను మభ్య పెట్టడానికి ఆగస్టు 15వ తేదీలోపు హామీలను అమలు చేస్తామని నమ్మ పలుకుతున్నారని వారన్నారు. కేవలం ఐదు నెలల కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల తీవ్ర వ్యతిరేకత మొదలైందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో అమలు చేసిన పథకాలనే ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓ బడా కార్పొరేట్ సంస్థకు యజమాని అని.. కార్మిక సమస్యలు తెలియవని.. కేవలం అధికార వ్యామోహం కలిగి ఉన్నారని అన్నారు. ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ పాలనకు రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా ఏకమై కర్రు కాల్చి వాత పెట్టాలని పిలుపునిచ్చారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో కేసిఆర్ కు అండగా ఉండి, కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఇంటింటికి ప్రచారం చేపడుతూ.. కారు గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. ఇంకా ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేసిన భాజపా మండల అధ్యక్షులు బాణాల

**గోదావరిఖని మే 08 (నినాదం న్యూస్ ):** మార్పు మార్పు అని ఓటు వేయించుకొని పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్టు అయ్యిందని బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి అన్నారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఎల్లంపల్లి, మొర్ మూర్ గ్రామాలలో భాజపా అంతర్గాం మండల అధ్యక్షులు బాణాల స్వామి ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలు మజ్జిగ పంపిణీ పంపిణీ చేసి, పెద్ద పెల్లి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన రామగుండం బిజెపి పార్టీ ఇన్చార్జి కందుల సంధ్యారాణి ఉపాధి హామీ కూలీలను కలిసి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీళ్ళు లేవు, డ్యాం లు ఎండిపోయాయి. రైతులు, మత్స్యకారులు నష్టపోయారు. రాహుల్ గాంధీ ప్రధాని అనే ఆలోచనే దండగ ఇక ఇక్కడ ఓటు వేసి ఎం లాభం ఉంటదో ఆలోచించాలి. ఉపాధి హామీ కూలి 150 ను 300 రూపాయలు చేసింది మోడీ ప్రభుత్వం. గ్రామాలలో వేసిన రోడ్లు, ఎల్ఈడి బల్బులు, ఇంటింటికి మరుగుదొడ్డి నిర్మాణం, గ్రామాలలో నూతన పంచాయితీ భవనాలు, మహిళా రుణాలు, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డ్ లు ఇస్తున్నది మోడీ ప్రభుత్వం. గతం లో బాంబ్ బ్లాస్ట్ లు జరిగేవి మోడీ వచ్చాక దేశాన్ని కంటికి రెప్పలా కాపాడు తున్నాడు. 500 ఏళ్ల అయోధ్య రాముని గుడి కట్టిచ్చింది మోడీ. అటువంటి మోడీ మీదనే కాక రాముని మీద అక్షింతల మీద అడ్డగోలుగా మాట్లాడు తున్నారు. మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలకు 2500 రాలే, పెళ్లైతే లక్ష తో పాటు తులం బంగారం రాలే, చదువుకునే ఆడపిల్లలకు స్కూటీ లు రాలే, రెండు లక్షల రుణమాఫీ రాలే, వడ్ల మీద 500 బోనస్ రాలే, పెన్షన్ 4000 రాలే.

# నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు పునరుద్ధరణ



**పెద్దపల్లి ప్రతినిధి, మే 07 ( నినాదం న్యూస్ ):** పెద్దపల్లి జిల్లాలో రెండు రోజులుగా ఈదురు గాలులకు పలుచోట్ల విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు నేలకొరిగాయని ఎన్పీడీసీఎల్ సూపరిండెంట్ ఇంజనీర్ సుదర్శనం ఒక ప్రకటనలో తెలిపారు. మీర్జంపేట్, మూలసాల, కనుకుల, రాగినేడు రాఘవాపూర్ గ్రామాల్లో విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించామని తెలిపారు. మిగతా చోట్ల యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టామన్నారు. వీలైనంత త్వరగా విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి విపత్కర పరిస్థితిల్లోనూ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా చూస్తామన్నారు. పెద్దపల్లి జిల్లాలో మంగళవారం కురిసిన వర్షానికి పలుచోట్ల కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తడిసిపోయింది. పెద్దపల్లి మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ పరిశీలించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# గడ్డం వంశీకృష్ణకు మద్దతివ్వాలి



**పెద్దపల్లి ప్రతినిధి, మే 08( నినాదం న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యే విజయరమణారావు కోరారు. పెద్దపల్లి మండలంలోని మూలసాల, బొజ్జన్నపేట గ్రామాల్లో బుధవారం ఉపాధి హామీ కూలీలను కలిసి మాట్లాడారు. మే 13వ తేదీన జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులు, పాల్గొన్నారు.

# పరామర్శ

**మంథని మే 8 (నినాదం న్యూస్):**



కరీంనగర్ లోని యాకయ్య హాస్పిటల్లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ముత్తారం మండలములోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన తోడేటి శశి కుమార్ భార్య శారద ను బుధవారం ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. వారి వెంట బైరి రాజు ,సాదా,దేవేందర్ పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటుకు గడువు పెంపు

**పెద్దపల్లి ప్రతినిధి , మే 08( నినాదం న్యూస్ ) :** పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయడానికి మే 10 వరకు గడువు పొడిగించినట్లు పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ ఎన్నికల సహాయ అధికారి బి.గంగయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటెషన్ సెంటర్ లో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయడానికి ఎంచుకున్న వారందరూ మే 10 వ తేదీ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధితోనే పార్టీలో భారీగా చేరికలు

**-అభివృద్ధిలో పాలు పంచుకునేందుకు అందర్నీ స్వాగతిస్తాం**

**- రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**



**రామగిరి మే 08 నినాదం న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులతోనే ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో వివిధ పార్టీల నుండి చేరడం జరుగుతోందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని కేవన్ ఫంక్షన్ హాల్ లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. ఇందులో మాజీ ఎంపీపీ తనయుడు సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు ఇనగంటి రామారావు కమాన్ పూర్ మాజీ ఏఎంసీ చైర్మన్ పీట్ల మంజుల భర్త సీనియర్ టిఆర్ఎస్ వాది తెలంగాణ ఉద్యమకారుడు ఫీట్ల గోపాల్ అలాగే కన్నాల మాజీ సింగల్ విండో చైర్మన్ మాజీ ఉపసర్పంచ్ తాజా మాజీ సర్పంచ్ మల్క చంద్రకళ భర్త మల్కారావు స్వామి లు వారి ఆధ్వర్యంలో భారీ ఎత్తున సుమారు 500 పైచిలుకు ఉమ్మడి కమాన్ పూర్ మండలం లోని కన్నాల రానాపూర్ బేగంపేట కలవచర్ల కమాన్ పూర్ గుండారం పీరా పల్లి గొల్లపల్లి రొంపి కుంట తదితర ప్రాంతాల నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి శ్రీధర్ బాబు పార్టీ కండువా గప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఇందులో దేవీ లక్ష్మీనరసయ్య నరసింహ చారి కుక్క చంద్రమౌళి జంగేపల్లి ఎల్లయ్య మేడగోని విజయ్ మల్యాల విజయ్ బోనాల సత్యం జంగపల్లి పెద్ద రవి మెరుగు కుమార్ నజీబ్ చిప్పకుర్తి అరుణ్ పిట్టల తిరుపతి మబ్బు శంకర్ సజనపు సురేష్ కలవైన రాజమౌళి గోశిక లింగయ్య రెడ్డి శేఖర్ గోశిక వరప్రసాద్ జంగిపల్లి సంతోష్ మల్యాల రమేష్ గడ్డం ప్రకాష్ కమ్మగొని అనిల్ తాటికొండ లింగా చారి చెన్నోజు చంద్రశేఖర్ అందే కుమార్ మేడకొని రాజశేఖర్ జూపాక లింగ మూర్తి కమాన్ పూర్ నుండి చేరారు. అలాగే కానాల నుండి వడ్డేపల్లి నరేందర్ రత్నాకర్ రెడ్డి ఐలవైన శ్రీనివాస్ తవరం లింగయ్య కుడికాల సురేష్ చొప్పరి రాజలింగు తదితరులు చేరారు. రానాపూర్ నుండి కాదాసీ తిరుపతి చంటిపోచం కుమ్మరి సారయ్య కోల శ్రీనివాస్ రాజేశం బోదాసు నరేష్ ఉదయ్ కుమ్మరి సారయ్య సుకుమార్ రెడ్డి భాస్కర్ రెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ మాజీ ఎంపీపీ లు కోలేటి మారుతి మల్యాల రామ్ చంద్రం గౌడ్ మాదికు ఆప్షన్ సభ్యుడు రఫీ పిల్లి శేఖర్ గడప కృష్ణమూర్తి శ్రీధర్ మల్లయ్య కోల నరేందర్ దాసరి రామస్వామి అంబటి కనకయ్య కుందారపు బాపు తొగరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను అభినందించిన రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు




**రామగిరి మే 08 నినాదం న్యూస్:** ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుర్ల శ్రీధర్ బాబు అభినందించారు. రామగుండం కార్పొరేషన్ ఎనిమిదవ కాలనీలో స్పందన పాఠశాల కరస్పాండెంట్ భాష మొదలయ్య యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి ని విద్యార్థులు కలవగా వారిని అభినందించారు ఎస్ఎస్సి పరీక్షల ఫలితాల్లో స్థానిక స్పందన మోడల్ స్కూల్ విజయకేతనం ఎగురవేసింది. ఈ సందర్భంగా బుధవారం ఐటి ,పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు కమాన్ పూర్ కే ఎన్ గార్డెన్స్ లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను ప్రత్యేకంగా మెడల్స్, శాలువాతో సత్కరించి విద్యార్థులను అభినందించారు. ఇంటర్ లో కూడా బాగా చదివి ఉన్నత లక్ష్యాలు వైపు దూసుకెళ్లాలని విద్యార్థులను సూచించారు. కాలనీలో 2023- 24 విద్యా సంవత్సరంలో 28 మంది పరీక్షకు హాజరుకాగా ముగ్గురు విద్యార్థులు 10/10 జీపీఏ సాధించారు. ఈ.పల్లవి 10/10, బి. శ్రీవత్సవ 10/10, ఎండి.రియాన్ 10/10. బి.హరిణి-9.7, ఎం.సౌమిత్ 9.5,బి.రిషిత 9.2, ఈ.శశి వైష్ణవమణి 9.2, చైతన్య వర్ధన్ 9.0 వరుసగా సాధించారు 28 మందికి 28 మంది పాస్ అయ్యి 100% ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పాశం ఓదేలు యాదవ్, ప్రిన్సిపల్ రాగినేని రవీందర్ లో మంచి రిజల్ట్స్ సాధించడం పట్ల విద్యార్థులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కుల దామోదర్ రావు, వైనాల రాజు,ఐరెడ్డి సంపత్ రెడ్డి, లక్ష్మణరావు, కంద రవి, లక్ష్మణ్ కుమార్, తదితరులున్నారు.

# పెద్దపల్లి ఎంపీగా కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించుకోవాలే



**రామగిరి మే 08 నినాదం న్యూస్:** అమలుకు సాధ్యం కాని పథకాల పేరుతో ఓట్లు దండుకోవాలని కాంగ్రెస్సోళ్లు చూస్తున్నారని, పాత పథకాలనే చూపిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని రామగిరి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంకేషి రవీందర్, కమాన్‌పూర్ మాజీ ఏఎంసీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్ అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎలక్షన్ లో భాగంగా బుధవారం రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశానికి వెళ్లి ఉపాధి కూలీలతో సమావేశమై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అంటేనే అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ అని, అబద్ధాలతో అధికారంలోకి రావడం వాళ్లకు అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు మళ్లీ అవే పథకాల పేరు చెప్పి పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎంగా కేసీఆర్ ఏనాడు ప్రజలకు కష్టాలు రాకుండా పరిపాలన అందించారని, ప్రజాసంక్షేమం కోరుకున్నారే తప్ప ఏనాడు అదికారం కోసం ఆరాటపడలేదన్నారు. మార్పు పేరుతో ప్రజలు ఆగమై కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చి నాలుగు నెలలుగా గోసపడుతున్నారని వారు వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్న పించన్‌లు పెంచలేదని, మహిళలకు రూ.2500ఇవ్వడం లేదన్నారు. ప్రతిపక్షంలో మన వాళ్లు ఉంటే ప్రభుత్వం మెడలు వంచైనా పథకాలు అమలు చేసుకునే అవకాశం ఉంటుందని, అదే మళ్లీ కాంగ్రెస్ పార్టీకి అవకాశం, అధికారం ఇస్తే తాము ఏమీ చెప్పినాప్రజలు నమ్ముతారని తమకే ఓటు వేస్తారని పథకాలన్నీ బంద్ చేస్తారని స్పష్టం చేశారు. కార్మిక నాయకుడిగా ఇటు కార్మికులు, అటు పేద వర్గాల కష్టాలు తెలిసిన నాయకుడు కొప్పుల ఈశ్వర్ అని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను ఆదరించి ఆశీర్వదించాల న్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు అవకాశం ఇస్తేనే ప్రశ్నించే గొంతుకై ప్రజల పక్షాన పోరాడుతారని వారు స్పష్టంచేశారు. రైతు బంధు మాజీ అధ్యక్షుడు మ్యాదరవీణ కుమార్ యాదవ్,మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ,ఎం పీ టీ సీ దర్ముల రాజ సంపత్,పుల్లెల కిరణ్ ,కాపురబోయిన భాస్కర్,గాజుల ప్రసాద్,గ్రామ శాఖ అధ్యక్షుడు బాద్రపు ప్రశాంత్,దామర్ శ్రీను,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పాత మంచిర్యాలలో ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు



**మంచిర్యాల్ టౌన్ మే 08 ( నినాదం న్యూస్):** మంచిర్యాల పట్టడానికి అతి దగ్గర సమీపంలో గల పాత మంచిర్యాల గ్రామంలో పెద్దపల్లి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ తరపున పార్టీ నాయకులు ఎనిమిదో వార్డ్ రామాలయం శివాలయం బెస్తవాడ నుండి మొదలుకొని పాత మంచిర్యాల గోదావరి నది తీరం వరకు పార్లమెంట్ ఎన్నికల ప్రచారం చేస్తూ ప్రజలను ఓట్లు అభ్యర్థించారు, 9వ వార్డులో గల సబ్ స్టేషన్ రోడ్ , మధుర నగర్ కాలనీ, రంగపేట ప్రాంతంలో ఎన్నికల ప్రచారం చేస్తూ ప్రజలను ఓట్ల అభ్యర్థిస్తున్నారు. ప్రచారంలో భాగంగా మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట రాజయ్య, వద్నాల రవీందర్,డీసీసీబీ డైరెక్టర్ ఎర్రం తిరుపతి ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ బి రాహుల్**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 7 (నినాదం న్యూస్):** లోక్ సభ ఎన్నికలలో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో చెన్నూరు,బెల్లంపల్లి మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లలో ఈ నెల13న జరుగనున్న పోలింగ్ రోజు అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ బెల్లంపల్లి శాసనసభ నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి బి.రాహుల్ అన్నారు.బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు లోక్ సభ ఎన్నికలలో భాగంగా ఈ నెల 3నుండి 8వ వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అత్యవసర సేవలు అందిస్తున్న వారు,ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వారికి అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు.85సంవత్సరాలు వయస్సు పైబడిన వయోవృద్ధులు,పోలింగ్ కేంద్రాలకు రాలేని దివ్యాంగులకు హెూమ్ ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు.పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా పోలింగ్ శాతాన్ని పెంపొందించేందుకు అన్ని శాఖల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో కళాజాత,గోడప్రతులు,ప్రదర్శనలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామని ఆయన తెలిపారు.ఈ నెల13న జరుగనున్న పోలింగ్ రోజున జిల్లాలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు.

# జమ్మికుంటలో ఘనంగా జనహృదయనేత పొన్నం జన్మదిన వేడుకలు

**-మచ్చలేని నిస్వార్థ సేవకుడు పొన్నం ప్రభాకర్ గౌడ్**

**-జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి**



**జమ్మికుంట మే 8బీ(నినాదం న్యూస్):** రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ జన్మదిన%శీ% సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లిలో మంగళవారం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి మాట్లాడుతూ పోన్నం ప్రభాకర్ ఎన్ ఎస్ యు ఐ నాయకునిగా రాజకీయ జీవితం ప్రారంభించి అంచలంచెలుగా ఎదిగి తెలంగాణ రాష్ట్రం కోసం ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రభుత్వంలో ఉండి ప్రతిపక్ష పాత్ర పోషించి తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల అందరినీ ఏకతాటిపై తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంట్లో కొట్లాడిన వ్యక్తి పోన్నం ప్రభాకర్ అని అన్నారు. ఆంధ్ర ఎంపీలు పోన్నం ప్రభాకర్ పై పెప్పర్ స్ప్రే చేసినప్పటికీ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ బిల్లు పాస్ అయ్యే విధంగా పోరాడిన వ్యక్తి పోన్నం ప్రభాకర్ అన్న అని తను ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో చల్లగా ఉండాలని ఆ భగవంతుని ఆశీర్వాదం సంపూర్ణంగా ఉండాలని తను రాజకీయంగా అంచలంచెదగా ఎదగాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొంగోని వీరన్న ఎలగందుల స్వరూప శ్రీహరి దేశిని రాధా సదానందం పొనగంటి సారంగం మాజీ సర్పంచ్ పోరం అధ్యక్షులు మాదిరెడ్డి వెంకట్ రెడ్డి ఎర్రబెల్లి రాజేశ్వరరావు జిల్లెల్ల తిరుపతిరెడ్డి సత్యనారాయణ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండి సజ్జు కాంగ్రెస్ నాయకులు బు ఎర్రం సతీష్ రెడ్డి దేశిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు సాయిని రవి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాయిని రవి మాట్లాడుతూ రాష్ట్రంలో అనేకమంది మహిళలకు రవాణా శాఖ ద్వారా ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన మహనీయులు పోన్నం ప్రభాకర్ అని అదే విధంగా రానున్న రోజుల్లో ఉన్నత శిఖరాలకు అవరోధించాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ ఆయన ఆయన కుటుంబ సభ్యులు ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీపతి నరేష్ పొనగంటి మల్లయ్య పిట్టల రమేష్ శ్వేత దిడ్డి రామ్మోహన్ కుతాటి రాజయ్య పొనగంటి రాము రావికటి రాజు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి తుమ్మేటి సమిరెడ్డి గూడెపు సారంగపాణి సుంకరి రమేష్ ఎండి సలీం పాష గడ్డం దీక్షిత్ గౌడ్ ఎగ్గని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కష్టాలు తీరుస్తున్న కాంగ్రెస్ పార్టీకే ప్రజల మద్దతు

**-రైతు, యువత,మహిళల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం**

**-రాష్ట్రంలో సీఎం గా రేవంత్ దేశంలో పీఎం గా రాహుల్ ఉండాలి**

**-కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా జమ్మికుంట లో గడప గడపకు ప్రచారం**



**జమ్మికుంట,మే 8( నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ని గెలిపించుటకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో జమ్మికుంట లో గడప గడపకు తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల మేరకు కాంగ్రెస్ మేనిఫెస్టోను పూర్తిగా అమలు చేస్తున్నామని, రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం పైన దృష్టి పెట్టారని, కేంద్రంలో బీజేపీ అవినీతి కార్పోరేట్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజా సంక్షేమ ప్రభుత్వం రావాలని దీని కోసం రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భారత్ జోడో యాత్ర ద్వారా ప్రజా సమస్యలను తెలుసుకున్నారని దీనికి పెద్ద మొత్తంలో ప్రజలు స్వాగతం తెలిపారని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కేంద్రంలో రాహుల్ గాంధీ ఉండాలని అప్పుడే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని వారు అన్నారు.గతంలో బిజెపి ప్రభుత్వం రాగానే నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని మాట్లాడిన మాటలను నిలబెట్టుకోలేదని పేదల అకౌంట్ లో 15 లక్షల ఇస్తానని మోడీ ఇంతవరకు దాని ఊసే లేదని ఎద్దేవా చేశారు..కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారం వస్తుందని బిజెపి కార్పొరేట్ పరిపాలన పోయి కాంగ్రెస్ ప్రజా సంక్షేమ పరిపాలన వస్తుందని అన్నారు.. కాబట్టి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ గుర్తు హస్తం కు ఓటు వేసి కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించవలసిందిగా కోరినారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు సుంకరి రమేష్, సీనియర్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, పొనగంటి మల్లయ్య, సలీం, సాయిని రవి, శ్రీనివాస్, సారంగపాణి,మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక-శివ కుమార్, కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట కౌన్సిలర్లు రావికంటి రాజకుమార్ పట్టణానికి చెందిన వార్డు అధ్యక్షులు నాయకులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



**జమ్మికుంట, మే 8 (నినాదం న్యూస్):** ప్రజా సంక్షేమమే తన లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అనునిత్యం కృషి చేస్తూ తెలంగాణ సాధన కోసం పార్లమెంటులో తన వాదనలు వినిపించి స్వరాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన గొప్ప నాయకుడు పొన్నం ప్రభాకర్ గౌడ్ అని జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకరి రమేష్ ఎర్ర సతీష్ రెడ్డిలు అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన సందర్భంగా బుధవారం హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభాకర్ గౌడ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచితనమే ఆయన ఆస్తిపాస్తులని పేద ప్రజల సంక్షేమం కొరకు నిరంతరం శ్రమిస్తూ బీసీ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడుతున్న మంచి మనసున్న మహా నాయకుడు పొన్నం ప్రభాకర్ గౌడ్ అని వారు ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతకాల అనిల్ తదితరులు ఉన్నారు.

## మల్యాలలో ఘనంగా పొన్నం జన్మదిన వేడుకలు



**మల్యాల, మే 8(నినాదం న్యూస్ )** రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను మల్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. మల్యాల పట్టణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో మాజీ జెడ్పిటిసిలు వీరబత్తిని శోభారాణి, దారం ఆదిరెడ్డి,మాజీ ఎంపీపీ భోగ రాజలింగం మాజీ కోఆప్షన్ సభ్యులు ఇమామ్, యువజన కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు నేరెళ్ల సతీష్ రెడ్డి,పట్టణ శాఖ అధ్యక్షులు కటకం వినయ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, ఎన్ఎస్ యుఐ మండల శాఖ అధ్యక్షులు కోరేపు వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరబత్తిని ప్రసాద్,ప్రతాప్,పృథ్వి రాజ్,దూడం రామాంజనేయులు,మంద తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా పొన్నం జన్మదిన వేడుకలు.



**జమ్మికుంట, మే 8 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ పట్టణంలోని 13 వ వార్డు ఇందిరా నగర్ కాలనీలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత ఆధ్వర్యంలో బీసీ నేత రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా పుష్కలతో మాట్లాడుతూ తెలంగాణ సాధన కొరకు పార్లమెంటులో తెలంగాణ వాదాన్ని బలంగా వినిపించి తెలంగాణ సాధన కోసం తన వంతు ప్రయత్నం చేసిన గొప్ప నాయకుడు ఉన్నాం ప్రభాకర్ గౌడ్ అని ఆమె అన్నారు. ఒక బీసీ బిడ్డగా అతి తక్కువ సమయంలోనే అంచరంచలుగా ఇది కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమిస్తూ తనను నమ్ముకున్న కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా సేవలు అందిస్తున్న ప్రభాకర్ గౌడ్ నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్టు ఆమె తెలిపారు. అనంత రం కాలనీలో కేక్ కట్ చేసి పలువురికి మిఠాయిలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలుకూరి శ్రీను కొలిగూడి సమ్మయ్య జంగా అనిల్ చల్లూరి విష్ణు సంపత్ రజిత పద్మా రమా సరోజన అనూష పల్లవి రమ్య తదితరులు పాల్గొన్నారు.

## బలరాం గెలిపే లక్ష్యంగా

# గడపగడపకు కాంగ్రెస్

**ఇల్లందు,మే8(నినాదం న్యూస్):** మహబూబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాలతో మండల పరిధిలోని సుభాష్ నగర్ గ్రామపంచాయతీ 119 బూత్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ కార్డును అందజేస్తూ అందులోని వివరాలు,రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.దేశంలో భారతీయ జనతా పార్టీ అవలంబిస్తున్న మత,వ్యతిరేక రాజకీయ విధానాలను తిప్పికొట్టాలని కోరారు.యువ నాయకుడు ప్రసన్న కుమార్ యాదవ్,లీలావతి, సునీత,రవితేజ,నాగేశ్వరరావు,లక్ష్మి,అశోక్,సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

### ఆరు అడుగుల బుల్లెట్ మోదీ కావాలా

# దొంగల ముఠానేత రాహుల్ కావాలా?

**కరీంనగర్, మే 8(నినాదం న్యూస్ ):**

వేములవాడ జన సభ సాక్షిగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్ పై పంచ్ ల వర్షం కురిపించారు. కాశీనుండి దక్షిణకాశీకి వచ్చిన తొలి ప్రధాని నరేంద్ర మోదీని కాశీవిశ్వేశ్వర ప్రతిరూపంగా అభివర్ణిస్తూ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. 6 అడుగుల బుల్లెట్ మోదీ కావాలా దొంగల ముఠా బ్యాచ్ కాంగ్రెస్, రాహుల్ కావాలా ప్రజలు ఆలోచించుకోవాలని కోరారు. దేశాన్ని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్ ను గద్దె దించి మెడలు పట్టి గెంటేసిన జగ మొండి నరేంద్రమోదీ అని వ్యాఖ్యానించారు. పక్కా లోకల్ మోదీ, మేడ్ ఇన్ భారత్ బీజేపీ నాన్ లోకల్ సోనియాగాంధీ మేడ్ ఇన్ బ్రిటీష్ పార్టీ కాంగ్రెస్..ఎవరు పక్షాన నిలుస్తారో ఆలోచించుకోవాలి అని కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ తొలిసారి వేములవాడకు విచ్చేసిన సందర్భంగా నిర్వహించిన 'వేములవాడ జనసభ'లో బండి సంజయ్ కాంగ్రెస్ పై పంచ్ ల వర్షం కురిపించారు. మోదీ గొప్పతనాన్ని వివరిస్తూ ఆరడుగుల బుల్లెట్ గా అభివర్ణించారు. బండి సంజయ్ పంచ్ లకు వేములవాడ జన సభ ఉర్రూతలూగింది. సంజయ్ విసిరే ప్రతి పంచ్ కు అడుగడుగునా ఈలల, చప్పట్లు, కేరింతలతో జనం హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన



ప్రసంగం.కాశీ విశ్వేశ్వరుడి ప్రతిరూపమే నరేంద్రమోదీ. దేశ చరిత్రలో తొలిసారి దక్షిణకాశీకి విచ్చేసిన నాయకుడు మోదీ మాత్రమే. మోదీ వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసే కుట్రను కాంగ్రెస్ చేస్తోంది. నరేంద్ర మోదీకి ఆస్తిపాస్తులు బ్యాంకు బ్యాలెన్స్ లేవు. ప్రధాని పదవి వద్దనుకుంటే జబ్బకు సంచి వేసుకుని పోయే మహనీయుడు మోదీ. నా మోదీని కించపరుస్తున్న కాంగ్రెస్ నేతలారా ఖబడ్దార్. నా మోదీ మొండిమొలోడు కాదు ఈ దేశాన్ని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్ ను మెడలు పట్టి బయటకు గెంటేసిన జగమొండి నా మోదీ. 370 ఆర్టికల్ ను రద్దు చేసి ఏక్ దేశ్ మే దో విధాన్...దో ప్రధాన్...దో నిషాన్ నహీ చలేగా అంటూ నినదించిన నా శ్యామాప్రసాద్ ముఖర్జీ ఆశయాలను అమలు చేసి వేలాది మంది బలిదానాలకు సార్ధకత చేకూర్చిన జగమొండి నా మోదీ. ట్రిపుల్ తలాఖ్ ను రద్దు చేసి.. ముస్లిం మహిళలకు స్వేచ్ఛ కల్పించిన జగమొండి మోదీ. హిందువుల 5 వందల ఏళ్ల నాటి కల అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ట కార్యాన్ని స్వహస్తాలతో నెరవేర్చిన జగమొండి నా మోదీ. కరోనా వ్యాక్సిన్ అందించి 140 కోట్ల మంది ప్రజలకు ప్రాణాలను కాపాడిన జగమొండి నా మోదీ. మూతపడ్డ రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని 6 వేల కోట్లకుపైగా వెచ్చించి తెరిపించిన జగమొండి నా నరేంద్రమోదీ. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి రూ.12 వేల కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి పనులు ప్రారంభించిన జగమొండి నా మోదీబీజేపీ గెలిస్తేనే ఈ దేశం హాయ్%ౌ%రామ్ అవుతుంది. హాయ్..రామ్ అంటే తెలుసా అంటే హైవేస్, అంటే ఇంటర్నెట్, అంటే రైల్వేస్, అంటే ఎయిర్వేస్. మోరల్ సపోర్ట్ మన మోదీ ఇవన్నీ అభివృద్ధి అయితేనే దేశం నెంబర్ వన్ అయ్యేది. నరేంద్ర మోదీ 'మేడ్ ఇన్ భారత్మ సోనియా మైనో, రౌల్ విన్సీ ఎవరు మేడ్ ఇన్ ఇటలీ. మా భారతీయ జనతా పార్టీ మేడ్ ఇన్ ఇండియా మీ కాంగ్రెస్ పార్టీ ఎక్కడిది మేడ్ ఇన్ బ్రిటీష్. నా మోదీ పక్కా లోకల్. మరి సోనియా ఎక్కడి నుండి వచ్చిందో కాంగ్రెస్ చెప్పాలే. పక్కా లోకల్ మోదీ కావాలా నాన్ లోకల్ రాహుల్ విన్సీ, సోనియా మైనో కావాల్నా మేడ్ ఇన్ భారత్ పార్టీ కావాల్నా మేడ్ ఇన్ బ్రిటన్ పార్టీ కావాల్నా?6 గ్యారంటీలను అడిగితే కాంగ్రెస్ నేతలు తెలంగాణ ప్రజలకు గాడిద గుడ్డు చూపిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమే పెద్ద గాడిద గుడ్డు. 6 గ్యారంటీల అమలును చేయమంటే ఇచ్చింది గాడిద గుడ్డు. రూ.2లక్షల రైతు రుణమాఫీ చేయాలని అడిగితే ఇచ్చింది గాడిద గుడ్డు. వరికి రూ.500ల బోనస్, తాలు, తరుగుతో పనిలేకుండా వడ్లు కొనమని అడిగితే మన చేతికి ఇచ్చింది గాడిద గుడ్డు. రైతులు, కౌలు రైతులకు 15వేలు, రైతు కూలీలకు 12 వేలు అడిగితే ఇచ్చింది గాడిద గుడ్డు.విద్యార్థులకు రూ.5లక్షల కార్డు అడిగితే ఇచ్చింది గాడిద గుడ్డు. వృద్ధులకు, నిరుద్యోగ భృతి రూ.4 వేల పెన్షన్ అడిగితే ఇచ్చింది గాడిద గుడ్డు. మహిళలకు 2,500లు అడిగితే ఇచ్చింది గాడిద గుడ్డు. అసలు కాంగ్రెస్ మ్యానిఫెస్టోనే పెద్ద గాడిద గుడ్డు.ఆ పార్టీ గుర్తు హస్తం కాదు గాడిద గుడ్డు మాత్రమేఅరడుగుల బుల్లెట్ మన నరేంద్ర మోదీ. ఆరు గ్యారంటీలను అమలు చేయని కాంగ్రెస్ చోర్ బ్యాచ్. అరడుగుల బుల్లెట్ మోదీ కావాలా లేక చోర్ బ్యాచ్ కాంగ్రెస్ కావాలా. మోదీ ఏ పని చేపట్టినా వాళ్ల అమ్మ ఆశీస్సులు తీసుకుని బయటకువస్తారు. ఇప్పుడు వారికి అమ్మ లేరు. మనమంతా మోదీ పక్షాన ఉంటూ ముచ్చటగా మూడోసారి ప్రధానిని చేసుకుందాం.అన్నారు.

## నియోజకవర్గంలో కారు దిగి చెయ్యి అందుకున్న నాయకులు

### -పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ కు గడ్డు కాలమే
### -బలపడుతున్న కాంగ్రెస్ బలహీన పడుతున్న బిఆర్ఎస్



**జమ్మికుంట, మే 8 (నినాదం న్యూస్) :**
హుజరాబాద్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీకి స్థానిక నాయకులు రాజీనామా చేస్తూ కాంగ్రెస్ గూటికి వస్తున్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని నమ్మిన స్థానిక ప్రజాప్రతినిధులు రోజు రోజుకు కారు దిగి హస్తం గూటికి చేరుకుంటున్నారు. గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీకి విస్తృతంగా సేవలు అందించిన స్థానిక సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ పార్టీని వదిలి కాంగ్రెస్ లోకి వస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ ఆధ్వర్యంలో హస్తం గూటికి ప్రజా ప్రతినిధులు క్యూ కట్టడం కనిపిస్తుంది. తాజాగా బుధవారం నియోజకవర్గంలో దాదాపు 1500 మంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అందులో ముఖ్యంగా జమ్మికుంట మాజీ ఎంపీపీ నేరెళ్ల రాజమండ్రి గౌడ్ టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి రాగా వీణవంక మండలం లోని తాజా మాజీ సర్పంచ్ గంగాడి తిరుపతిరెడ్డి టిఆర్ఎస్ పార్టీని వీడి తన అనుచరులతో ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రోజురోజుకు టిఆర్ఎస్ పార్టీకి నియోజకవర్గం లో గడ్డు పరిస్థితి కనబడుతుంది. ఎన్నికల లోపే మరికొంతమంది టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నట్లు సమాచారం.

## వాహన తనిఖీలలో నగదు పట్టివేత

### -కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ జె. సరిలాల్

**కరీంనగర్, మే 8(నినాదం న్యూస్ )**
కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిది లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల కోడ్ వెలువడినందున అక్రమ డబ్బు, మద్యం సరఫరా అరికట్టేందుకు కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ చౌక్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో కరీంనగర్ తిలక్ రోడ్ కి చెందిన పెద్ది రాధాకృష్ణ 50 నుండి సరైన ఆధారాలులేని 2,09,600 రెండు లక్షల తొమ్మిది వేల ఆరు వందల రూపాయలను పట్టుకుని స్వాధీన పరుచుకున్నామని, కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సరిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టుబడిన డబ్బును తదుపరి ప్రక్రియకు సంబంధిత అధికారుల వద్దకు తరలించామని తెలిపారు.

## వాహన తనిఖీలలో నగదు పట్టివేత

### -కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ జె. సరిలాల్.

**కరీంనగర్, మే 8(నినాదం న్యూస్ ):**
కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిదిలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల కోడ్ వెలువడినందున అక్రమ డబ్బు, మద్యం సరఫరా అరికట్టేందుకు కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ చౌక్



వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో కరీంనగర్ తిలక్ రోడ్ కి చెందిన పెద్ది రాధాకృష్ణ 50 నుండి సరైన ఆధారాలులేని 2,09,600 రెండు లక్షల తొమ్మిది వేల ఆరు వందల రూపాయలను పట్టుకుని స్వాధీన పరుచుకున్నామని, కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సరిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టుబడిన డబ్బును తదుపరి ప్రక్రియకు సంబంధిత అధికారుల వద్దకు తరలించామని తెలిపారు.

## గంగుల వ్యక్తిగత సిబ్బంది ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం



**కరీంనగర్, మే 8(నినాదం న్యూస్ )**
కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే వ్యక్తిగత సిబ్బంది ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ వారు రక్తాన్ని సేకరించగా సుమారు 30 మందికి పైగా రక్తాన్ని ఇవ్వడం జరిగింది. సేకరించిన రక్తాన్ని ప్రభుత్వ ఆసుపత్రి రోగులు మాత శిశు సంక్షేమ ఆసుపత్రిలో అవసరం ఉన్న వారికి ఈ రక్తాన్ని అందించడం జరుగుతుందనీ వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణ, నగర మేయర్ సునీల్ రావు, పార్టీ నగర అధ్యక్షుడు చల్లా హరి శంకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డ వెని మధు, కార్పొరేటర్లు, నాయకులు, పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ గూటికి టిఆర్ఎస్ నేత చిన్నాల శ్రీకాంత్ యాదవ్

**జమ్మికుంట, మే 8 (నినాదం న్యూస్) :**
టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు చిన్నాల శ్రీకాంత్ యాదవ్ టిఆర్ఎస్ పార్టీని వీధి కాంగ్రెస్ పార్టీలోకి రానున్నట్లు అతని సన్నిహితులు ప్రకటనలో తెలిపారు. హుజురాబాద్ ఉప ఎన్నిక సమయంలో చిన్నాల శ్రీకాంత్ యాదవ్ తన అనుచరులతో కలిసి అప్పుడు టిఆర్ఎస్ పార్టీలో చేరారు అప్పటినుండి పార్టీని వీడకుండా పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ యువనేత ఎదిగారు. ప్రస్తుతం శ్రీకాంత్ యాదవ్ తన అభిమానులతో అనుచరులతో



కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిసింది. ఇదే నిజమైతే టిఆర్ఎస్ పార్టీకి భారీ నష్టం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇప్పటికే నియోజకవర్గం నుండి ఎందరో సీనియర్ ప్రజాప్రతినిధులు కౌన్సిలర్లు తాజా మాజీ సర్పంచులు టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం తెలిసిన విషయమే. దానికి తోడు ఇలాంటి యువ నాయకులు కూడా టిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరితే పార్టీ మరింత బలోపేతం అవుతుందని అతని సన్నిహితులు కాంగ్రెస్ నాయకులు తెలుపుతున్నారు.